




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 162 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట సోమవారం 16 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :162 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA MON 16 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి


- ఏఐలో భారత్ పూర్తిస్థాయి లీడర్‌గా ఎదుగుతుందన్న శామ్ ఆల్ట్‌మన్
- చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్
- భారత్‌లో వారానికి 10 కోట్ల యాక్టివ్ యూజర్లు ఉంటున్నారని వెల్లడి
- భారత్‌లో కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని ప్రకటన
- ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే సూచనలు



మిగతా2లో

## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

- 2024లో కూలిపోయిన 2024లో షేక్ హసీనా ప్రభుత్వం
- తాత్కాలిక పాలకుడిగా కొనసాగిన మహ్మద్ యూనస్
- బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కొత్త ప్రభుత్వ ఏర్పాటు.. ప్రధానిగా తారిక్ రహ్మన్
- ముహమ్మద్ యూనస్‌కు రాష్ట్రపతి పదవి దక్కవచ్చంటూ ఊహాగానాలు
- రాజకీయ పదవులపై తనకు ఆసక్తి లేదని స్పష్టం చేసిన యూనస్



మిగతా2లో

## మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి:

### ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

- ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు బహుమతులు ఇచ్చిన అభ్యర్థులు
- మూడుచింతలపల్లి, మంచిర్యాల, భువనగిరిలో బహుమతులు వెనక్కి అడుగుతున్న అభ్యర్థులు
- ఇంటింటికి తిరిగి వసూలు చేసే ప్రయత్నం



మిగతా2లో

## కోవా బన్ వ్యాపారి వలీకి అండగా ఉంటాం

### మంత్రి నారా లోకేశ్ భరోసా

- మేడారం జాతరలో కర్నూలు చిరు వ్యాపారికి వేధింపులు
- 'ఫుడ్ జిహాద్' ఆరోపణలతో వేధింపులకు పాల్పడిన యూట్యూబర్లు
- ఘటనపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- బాధితుడు వలీకి క్షమాపణ చెబుతూ ట్వీట్
- త్వరలోనే వలీని కలుస్తానని, కోవా బన్ తింటానని హామీ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలోని మేడారం జాతరలో కర్నూలుకు చెందిన ఓ చిరు వ్యాపారి వేధింపులకు గురికావడం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధితుడైన వలీకి బహిరంగంగా క్షమాపణ చెప్పారు. వివరాల్లోకి వెళితే, కర్నూలు జిల్లాకు చెందిన వలీ అనే చిరు వ్యాపారి మేడారం జాతరలో కోవా బన్ అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో కొందరు యూట్యూబర్లు అతడిని అడ్డుకుని,

- మిగతా 2లో...

# నేడు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన

- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో కీలక అంశాలపై గేట్స్ చర్చలు
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారంపై ప్రధానంగా దృష్టి
- ఆర్‌టీజీఎస్ కేంద్రం, ఉండవల్లి పొలాలను సందర్శించనున్న బిల్ గేట్స్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును విస్తరించనున్న ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్:మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్యాల సాధనకు చేపట్టిన సంస్కరణలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య, మెడ్‌టెక్, సంజీవని వంటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్యంగా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును ప్రభుత్వం ఆయనకు ప్రత్యేకంగా వివరించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సమావేశాల అనంతరం, బిల్ గేట్స్ బృందం అమరావతిలోని ఉండవల్లి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహాయంతో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించనుంది.




## జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

- శివరాత్రి పర్వదినాన జనసేనకు శుభారంభం
- పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్
- పార్టీ కోసం శ్రమించే వారే తమకు ముఖ్యమని ప్రకటన

పెన్ పవర్ డెస్క్:శివరాత్రి పండుగ రోజు జనసేన పార్టీకి మరో శుభారంభం అయింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ. 2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం

- మిగతా 2లో...



## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ
- నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని

మిగతా2లో

### తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో

## హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు


### మహాశివరాత్రి

### భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు


### తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి సహా అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు,

- మిగతా 2లో...




## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు



- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు
- ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి
- విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

పెన్ పవర్ డెస్క్:అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను

- మిగతా 2లో...



## అమెరికాతో ట్రేడ్ డీల్:

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ,

- మిగతా 2లో...



### 'వికసిత్ భారత్' నిర్మాణానికి

## ఏపీ బడ్జెట్ పునాది

పెన్ పవర్ డెస్క్: ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు. "శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్.

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# జగన్ డెసిషన్ బూమరాంగ్ అవుతోందా ?

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే వెనక్కి వెళ్ళారు అని అంటారు. మరి ఆ సంగతి పక్కన పెడితే అసెంబ్లీకి జగన్ ఆయన ఎమ్మెల్యేలు హాజరయ్యే విషయంలో మాత్రం పట్టుదలగానే ఉన్నారని అంటున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళ్తామని వైసీపీ అధినేత అంటున్నారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అలా లేవని అధికార పక్షం చెబుతోంది. దానికి ఎన్నో ఉదాహరణలు కూడా చూపిస్తోంది. అయితే దీని మీద న్యాయ పోరాటం చేస్తున్నామని వైసీపీ అంటోంది. ఈలోగా ఇరవై నెలలు గడచిపోయాయి. అంటే మూడవ వంతు అన్న మాట.

**ప్రజలు కోరుకునేది అదే :**

నిజానికి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అసెంబ్లీకి తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. వారిని గెలిపించేది ప్రజలు ఎమ్మెల్యేగానే. వారు మంత్రి అవుతారా లేక ముఖ్యమంత్రి అవుతారా లేదా ప్రతిపక్ష నేత అవుతారా అన్నది ప్రజలు ఎవరూ ఆలోచించి ఓటేయరు. ఒక వేళ వారు కీలక స్థానాలలోకి వెళ్ళినా వారు ఆ ప్రాంతానికి ఎమ్మెల్యేగానే ఉంటారు. హోదా వల్ల వారికి అదనంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉండొచ్చు కానీ బేసికల్ గా అయితే తమ ఎమ్మెల్యే నియోజకవర్గం సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తారని ఓటేస్తారని వారు ఆశిస్తారు. మరి ఎమ్మెల్యేగా గెలిచిన వారు సభకు వెళ్లకపోతే ప్రజా తీర్పునకు మూల నిర్వచనానికీ కూడా విఘాతం కలుగుతుందని మేధావులు అంటున్నారు.

**అసెంబ్లీకి దూరం ఎందుకు :**

వైసీపీ విషయానికి వస్తే తమకు అసెంబ్లీలో మాట్లాడటానికి మైక్ ఇవ్వరని అంటోంది. సభకు వస్తే తాము తప్పకుండా అవకాశం ఇస్తామని స్పీకర్ చెబుతూ వస్తున్నారు. మరి అది ఏమిటో తెలియాలీ అంటే తప్పకుండా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ వైసీపీ మాత్రం హాజరు కావడం లేదు. జగన్ వరకూ చూసుకుంటే ఆయన వెళ్లకపోయినా తన ఎమ్మెల్యేలను అయినా సభకు పంపించాల్సి ఉంది అని అంటున్నారు. ఇరవై నెలల కూటమి పాలనలో ఎన్నో ప్రజా సమస్యల మీద విపక్షంగా వైసీపీ ప్రశ్నించాల్సి ఉంది. అలా అసెంబ్లీ నుంచి ప్రశ్నిస్తే దానికి వచ్చే మైలేజ్ కానీ జనాల నుంచి వచ్చే స్పందన కానీ వేరు అని అంటున్నారు.

**అవమానాలు తప్పవా :**

ఇక వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే అవమానిస్తారు అన్నది కూడా ఉంది. అలా అవమానిస్తే వాటిని ఫేస్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అంటున్నారు అపుడే జనంలో సానుభూతి అయినా పెరుగుతుంది అని అంటున్నారు. గతంలో చంద్రబాబుని వైసీపీ వారు నిండు అసెంబ్లీలో చేసిన కామెంట్స్ వల్లనే ఆయన సభకు ఇంకా రెండేళ్ళు సమయం ఉండగా నమస్కారం పెట్టి బయటకు వెళ్ళారు తిరిగి సీఎం అయ్యారు. అందువల్ల ఈ రోజు అవమానం రేపటి రోజున అధికారం అన్నది ఎన్నో సార్లు రుజువు అయింది. అయినా ప్రజల కోసం అవమానం పడతామని వైసీపీ నిర్ణయించుకుంటే ఆ లెక్కే వేరు అని అంటున్నారు.

**రాంగ్ అవుతోందిగా :**

వైసీపీ సభకు దూరంగా ఉండడం రాంగ్ డెసిషన్ గానే అంటున్నారు. వైసీపీలోనూ దీని మీద అంతర్గతంగా మథనం జరుగుతోంది కానీ ఎవరూ బయటకు ఏమీ అనలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. రాజకీయాలు అన్నవి ప్రజలకు సంబంధించినవి. వాటిని ప్రజా కోణంలో నుంచే చూడాలి. వారి ఆలోచనలనే నాయకులు పరిగణనలోకి తీసుకోవాలి. ఆ విధంగా ఆలోచిస్తే వైసీపీ బంగారం లాంటి బడ్జెట్ సెషన్ అవకాశాలని వదులుకుంటోంది అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ పునరాలోచన చేస్తే బాగుంటుంది అన్న సూచనలు వెలువడుతున్నాయి. కానీ అలా జరుగుతుందా అంటే ఏమో వేచి చూడాల్సిందే.

# ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్‌ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌లో చాట్‌జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్‌లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. వచ్చే వారం తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ఆల్ట్‌మన్ తెలిపారు. ఏఐని "భారత్‌లోనే, భారత్‌తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ప్రయోజనాలను అందరికీ అందించేందుకు ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా ఏఐని క్షేత్రస్థాయికి చేర్చడానికి 'యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీ' అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే నాలుగు భారతీయ నగరాల్లో 200 మందికి పైగా ఎన్జీవో ప్రతినిధులకు చాట్‌జీపీటీ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసి, కొత్త శకం ప్రారంభమవుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా దేశాన్ని నడిపించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ఎన్నికైన ప్రభుత్వానికి అధికారాన్ని బదిలీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించడంతో, ఆ పార్టీ చైర్మన్ తారిక్ రహ్మాన్ దేశ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుమారు 17 ఏళ్ల పాటు విదేశాల్లో ప్రవాస జీవితం గడిపిన ఆయన, ఇప్పుడు దేశ రాజకీయాల్లోకి పునరాగమనం చేస్తున్నారు.

ఫిబ్రవరి 17న జరగనున్న తారిక్ రహ్మాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా 13 దేశాల అధినేతలకు ఆహ్వానాలు పంపారు. దేశంలో స్థిరత్వం, సమగ్ర పాలన అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తారిక్ రహ్మాన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ అధికార మార్పిడి నేపథ్యంలో, మహ్మద్ యూనస్ భవిష్యత్తుపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆయనకు రాజ్యాంగబద్ధమైన పదవి, ముఖ్యంగా రాష్ట్రపతి పదవి ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. యూనస్‌కు ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిని ఉపయోగించుకుని, కొత్త ప్రభుత్వం దేశ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "దేశీయ వ్యవహారాలపై దృష్టి సారించే ప్రధాని, అంతర్జాతీయంగా పలుకుబడి ఉన్న రాష్ట్రపతి ఉంటే బంగ్లాదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుంది" అని ప్రముఖ కాలమిస్ట్ డేవిడ్ బెర్గ్‌మాన్ వ్యాఖ్యానించారు.

ఈ ఊహాగానాలపై బీఎన్‌పీ వర్గాలు ఆచితూచి స్పందించాయి. ఎన్డీటీవీతో మాట్లాడుతూ తారిక్ రహ్మాన్ సన్నిహిత సలహాదారు హుమయూన్ కబీర్, "తారిక్ రహ్మాన్ సమగ్ర పాలనకు కట్టుబడి ఉన్నారు. దేశంలోని అత్యుత్తమ మేధావుల సేవలను వినియోగించుకోవాలని ఆయన భావిస్తున్నారు. యూనస్‌తో చర్చలు జరిగాయి కానీ, ఏ పదవీ ఖరారు కాలేదు. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమ నిర్ణయం తీసుకుంటారు" అని పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారాన్ని మహ్మద్ యూనస్ కార్యాలయం ఖండించింది. ఆయన ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం మాట్లాడుతూ, "యూనస్‌కు రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఎంతమాత్రం లేదు. ఆయన ఏ రాజ్యాంగ పదవినీ ఆశించడం లేదు. తన పాత బాధ్యతల్లోకి తిరిగి వెళతారు. పేదరికం, నిరుద్యోగం, కర్బన ఉద్గారాలు లేని సమాజం అనే తన 'త్రీ జీరోస్' లక్ష్య సాధన కోసం పనిచేస్తారు. కొత్త సామాజిక వ్యాపారాలు ప్రారంభిస్తూ, యువతతో కలిసి పనిచేయడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు" అని స్పష్టం చేశారు. తన పరిమిత కాలంలో దేశంలో శాంతి, స్థిరత్వం తీసుకురావడంలో యూనస్ సఫలమయ్యారని, ఇప్పుడు బాధ్యతలను కొత్త ప్రభుత్వానికి అప్పగించి రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగనున్నారని ఆయన వివరించారు. దీంతో యూనస్ రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

# జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు. పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో ప్రేరణ కలిగించే వారిని "సాధక్"గా, పరోక్షంగా సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు అందించే వారిని "ప్రదాత"గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని... ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. చిన్న వ్యాపారులు, కూలీలు, చదువుకున్నవారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడిచేవారే ముఖ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసినవారి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి:

## ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము పోలింగ్‌కు ముందు పంచిన నగదు, చీరలు, ఇతర బహుమతులు ఇవ్వాలంటూ ఓటర్లను అడగటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బుతో పాటు ఇతర బహుమతులు పంచుతుంటారు.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మూడుచింతలపల్లి పొన్నాల వార్డులో ఓ అభ్యర్థి తాను పంచిన వాటిని తిరిగివ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన మందు, చీరలు, డబ్బు తిరిగి ఇవ్వాలని ఈ వార్డులో ఓడిపోయిన ఓ అభ్యర్థి అడుగుతున్నారు. సదరు అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ తన బహుమతులు వసూలు చేసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లోని తొమ్మిదవ వార్డులో కూడా ఓ అభ్యర్థి తనకు ఎవరెవరు ఓటు వేశారు, ఎవరు వేయలేదో ఇంటింటికి వెళ్లి లెక్కలు వేసుకుంటున్నారు. తనకు ఓటు వేయని వారు తాను ఇచ్చిన బహుమతులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ లోనూ ఒకటో వార్డులో ఓడిపోయిన ఒక అభ్యర్థి తాను పంచిన చీరలు, హాట్ బాక్సులు తిరిగి ఇవ్వాలని ఇంటింటికి వెళుతున్నారు.

# బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- మొదటి పేజి తరువాయి

బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది.

ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు. ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలుద

శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. అలాగే, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కీసర, వరంగల్‌లోని చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ భక్తులు చేస్తున్న జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి.

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్‌ఆర్టీసీ) పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించారు. శివపార్వతులు ఏకమైన ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# కోవా బన్ వ్యాపారి వలీకి అండగా ఉంటాం

- మొదటి పేజి తరువాయి

'ఫుడ్ జిహాద్' చేస్తున్నావంటూ ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, అతడితో బలవంతంగా కోవా బన్ తినిపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోపై స్పందించిన నారా లోకేశ్, తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన సోదరుడు వలీ గారూ, మీకు ఈ బాధ కలిగినందుకు చాలా విచారంగా ఉంది. ఇలాంటి విభజనకరమైన, మతతత్వ ప్రవర్తనకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మన సమాజం ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావంతో నిలిచింది" అని లోకేశ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, "త్వరలో మిమ్మల్ని కలిసి మీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను! మనమంతా కలిసి ఉందాం" అంటూ వలీకి భరోసా ఇచ్చారు. లోకేశ్ స్పందనపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్:

## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?
2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?
3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?
4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్‌లను నిర్వీర్యం చేయాలా?
5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

- మొదటి పేజి తరువాయి

ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఏపీ బడ్జెట్ పునాది

- మొదటి పేజి తరువాయి

సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ. 3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన హిందీ పరీక్షలు

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 15,
మండల కేంద్రమైన భట్టిప్రోలులో విద్యార్థులకు హిందీ పరీక్షలు నిర్వహించినట్లు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక పరీక్షలలో 54 మంది, మద్యమిక పరీక్షలలో 67 మంది,రాష్ట్ర భాషా పరీక్షలలో 48 మంది హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు.హిందీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు నాగేశ్వరరావు పేర్కొన్నారు.




# పెన్ పవర్

## సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా






# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## పండగ వేళా ఆగని సేవలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట : పట్టణ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా చిలకలూరిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు సూచనలతో గత మూడు రోజులుగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు.డివిజన్-1 శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ పారిశుద్ధ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా నేడు పండగ సందర్భాన్ని పురస్కరించుకొని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కోటప్పకొండ పరిసరాల్లోని జోన్-1, రూట్-1 ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేశారు.పండగ రోజు అయినప్పటికీ, విధి నిర్వహణలో భాగంగా ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో కూడా మున్సిపల్ వర్కర్లు రోడ్లను శుభ్రం చేస్తూ కనిపించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ మేస్త్రి అబ్దుల్ ఖాదర్ తో పాటు పలువురు పారిశుద్ధ్య కార్మికులు చురుగ్గా పాల్గొన్నారు.





# సేవా దృక్పథానికి నిలువెత్తు రూపం మండలనేని చరణ్ తేజ

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంసలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట : మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చిలకలూరిపేటకు చెందిన యువకుడు, సేవాకర్త మండలనేని చరణ్ తేజపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసల జల్లు కురిపించారు.చరణ్ తేజ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, “చరణ్ పెద్దగా ఎక్కడా కనిపించడు, ప్రచారానికి దూరంగా ఉంటాడు. గతంలో చిలకలూరిపేట శారద హై స్కూల్ అభివృద్ధికి సంబంధించి నేను ఒక మాట ఇచ్చాను. అయితే, నేను ఆ పనులు చేసే లోపే,నాకు చెప్పి ఆపనిని వేగవంతం ఆ పనిని చేసి నా దగ్గర ఏమి ఆశించకుండా చరణ్ తేజ ఆ స్కూల్ అభివృద్ధి పనులను అత్యద్భుతంగా పూర్తి చేశాడు,“ అని కొనియాడారు.





# రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఏపీయూడబ్ల్యూజే, ఏపీయూఈఎంజే సభ్యులు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట: రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్పకొండ దర్శనానికి వెళ్తూ మార్గమధ్యలో చిలకలూరిపేటలో ఆగారు. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న పాత్రికేయుల కార్యాలయంలో ఏచూరి శివ కాసేపు గడిపి, అక్కడి జర్నలిస్టులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు మరియు ఏపీయూఈఎంజే ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి జర్నలిస్టుల సంక్షేమం, ప్రస్తుత మీడియా రంగ పరిస్థితులు, వృత్తి పరమైన సవాళ్లు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం, ఏచూరి శివకు 'పెన్ పవర్' డైరీను అందజేశారు. రాష్ట్ర స్థాయి మీడియా ప్రతినిధి తమ ప్రాంతాన్ని సందర్శించడం పట్ల స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్‌వీఎస్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఆలపాటి ఆంజనేయులు, దివి దాసు, పెనుమల మనోహర్, వై. రవి కిరణ్, నరసింహాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు పిఏసిఎస్ ఛైర్మన్‌గా తలుపుల వెంకట కృష్ణారావు

## ఊపిరి ఉన్నంతవరకు రైతుల పక్షనా పని చేస్తా...



మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 15:
గూడూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి చైర్మన్గా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, నూతన పిఏసిఎస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ తలుపులు వెంకట కృష్ణారావు మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లు నా మీద నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చినందుకు వారి ఇరువురికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామంలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సొసైటీ అభివృద్ధి కోసం కూడా పని చేస్తారని ఆయన అన్నారు. గ్రామంలోని పిఏసిఎస్ సొసైటీ నందు 19వ తేదీ గురువారం నాడు జరగబోయే ప్రమాణ స్వీకారానికి మండలంలోని కోట మీ నాయకులు మరియు గ్రామంలోని రైతులు తరలిరావాలని ఆయన కోరారు

# మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అల్పాహార శిబిరం

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట: కోటప్పకొండ మహాశివరాత్రి తిరుణాలకు విచ్చేసే భక్తులకు సేవలందించే ఉద్దేశంతో రాధా రంగా మిత్రమండలి నియోజకవర్గ కన్వీనర్, జనసేన పార్టీ నాయకులు అచ్చుకోల మురళి ఆధ్వర్యంలో అడ్డరోడ్ సెంటర్‌లో అల్పాహార శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి, భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మురళి మరియు వారి మిత్రబృందాన్ని అభినందించారు.
ముందుగా మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసరావు, కస్తూరి వెంకటేశ్వరరావు, జంజనం వెంకటరావు, సింగరేసు పోలయ్య, తూబాటి రాజ్యలక్ష్మి, అందెల శౌరి తదితరులు పాల్గొన్నారు



# ఏడాదిలో ముస్లిం మైనారిటీ బాలికల విద్యాలయం అందుబాటులోకి తెస్తాం: ప్రత్తిపాటి

**-మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతిలో కూటమిప్రభుత్వం రాజీపడదు. -గత ప్రభుత్వం మైనారిటీల ఓట్లు దండుకొని వారికి అన్యాయం చేసింది.**

**-రూ.30 లక్షలతో చేపట్టిన ముస్లిం కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట : నియోజకవర్గంలోని వారే కాకుండా, చుట్టుపక్కల నియోజకవర్గాల్లోని ముస్లిం మైనారిటీ బాలికల విద్యకోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేయనున్నట్టు, ఏడాదిలో దాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.
పట్టణంలోని సుభానీ నగర్ లో ఉన్న ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను ఆయన కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికుల్ని ఉద్దేశించి మాట్లాడారు.
ఏడాదిలో మైనారిటీ బాలికల విద్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం
నియోజకవర్గంలోని ముస్లిం బాలికల విద్య, వసతికోసం 2015లో టీడీపీ ప్రభుత్వ హాయాంలో శంకుస్థాపన చేసిన మైనారిటీ విద్యాలయం నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. మైనారిటీల ఓట్లు దండుకొని ఆ వర్గానికి గత పాలకులు తీవ్ర అన్యాయం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికా విద్యాలయాన్ని ఏడాదిలో పూర్తయ్యేలా చూస్తామని, దాని నిర్మాణంపై ఇప్పటికే మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ తో మాట్లాడటం జరిగిందని ప్రత్తిపాటి తెలియచేశారు. కూటమిప్రభుత్వం మైనారిటీ సంక్షేమలో రాజీపడదని, వారి అభ్యున్నతి, రక్షణకు కట్టుబడి ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు.
ధనవంతులైన ముస్లింలు పేద మైనారిటీ కుటుంబాలకు అండగా నిలవాలి
రూ.30 లక్షలతో చేపట్టిన ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ మరమ్మతులు పూర్తై అందుబాటులోకి వచ్చాక, పై అంతస్తు నిర్మాణంపై దృష్టి సారిద్దామని ప్రత్తిపాటి మైనారిటీ నేతలకు సూచించారు. మైనారిటీలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.
పార్టీలకు అతీతంగా ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ముస్లిం పెద్దలు, నాయకులు కలిసి మెలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. బాగా స్థిరపడిన, ధనవంతులైన ముస్లింలు తమ వర్గంలోని పేద మైనారిటీ కుటుంబాలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి సూచించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించాలని, మున్సిపల్ ఛైర్మన్ రఫాని ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారని, ఆయన చొరవతో ఇప్పటికి పనులు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి, మాజీ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు జమాల్ బాషా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, వివిధ విభాగాల నాయకులు, వార్డు ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పవిత్రతకు మారుపేరు రంజాన్

## రంజాన్ తోఫా అందిస్తున్న శాసనసభ్యులు వేగేశన జమీయత్‌ఉల్మ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి:
పవిత్రతకు మారుపేరు రంజాన్ మాసం అని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక జమేదార్ పేటలో జమయత్ ఉల్మ సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా లోని మసీదుల పేస్మాములకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు భరతమాత ముద్దుబిడ్డలన్నారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని గౌరవించడంతోపాటు ఇతర మతాన్ని కూడా గౌరవిస్తూ ఉండాలన్నారు. జమీయత్ ఉల్మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. వేగేశన ఫౌండేషన్ ఫిబ్రవరి నెల రంజాన్ మాసంలో స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ప్రతీ సంవత్సరం బాపట్ల నియోజకవర్గంలోని అన్ని మసీదుల పేస్ మామ్ , మౌజనులకు లకు రంజాన్ తోఫా తమ ఫౌండేషన్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రంజాన్ మాసం సందర్భంగా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జమీయత్ ఉల్మా సంస్థ ఇదే స్ఫూర్తితో తమ సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జమీయత ఉల్మా జిల్లా అధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్లా బేగ్ మాట్లాడుతూ జమీయత్ ఉల్మ సంస్థ 1919లో స్థాపించబడిందన్నారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థ తన సేవా కార్యక్రమాలను చేపడుతుందన్నారు. జమ్మియత్ ఉల్మా సంస్థ కులమతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. దానిలో భాగంగా నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఈ సంస్థ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పేష్మాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా త్వరలో పేష్మాముల కోసం హెల్త్ కార్డులు కూడా ఇవ్వడానికి తమ సంస్థ పనిచేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది పేష్మాములకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ముఫ్టీ నూరుద్దీన్,సెక్రటరీ ఆఫీస్ అనస్, ట్రెజరర్ షేక్ మీరా సాహెబ్ కమిటీ సభ్యులు టిడిపి మైనారిటీ నాయకులు ఫరీద్ మస్తాన్,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 15:
ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.





# ఘనంగా శ్రీ ధన మల్లయ్య స్వామి వారి తిరునాళ్ళ వేడుకలు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 15 :---
కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని శివారున కొండల్లో స్వయంభువుగా వెలసివున్న శ్రీ ధన మల్లయ్య స్వామి వారి తిరునాళ్లను వేద పండితులు విశ్వనాథం అయ్యగారు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో నిత్య పూజలు నిర్వహిస్తారు."హర హర మహాదేవ శంభో శంకర" అంటూ వేలాది మంది భక్తులు ధన మల్లయ్య స్వామివారి సన్నిధికి చేరుకున్నారు.అలాగే పూర్వం నుంచి కొనసాగుతున్న ఆచారాలు సంప్రదాయాల ప్రకారం ప్రతి ఏటా శ్రీ ధన మల్లయ్య స్వామి వారి తిరునాళ్ల వేడుక నిర్వహించడం జరుగుతుంది. అలాగే భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే వేలాది మంది భక్తులకు ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ బందోబస్తు నిర్వహించారు. అలాగే భక్తుల కోసం చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది. అంటూ ఆలయ కమిటీ తెలిపారు. అనంతరం భక్తులకి రవాణా సౌకర్యం లో ఆటంకం కలగకుండా ఉండేందుకు టిడిపి రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి . పంగులూరి.పుల్లయ్య తమ సొంత నిధులతో రూ. 3లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు

# ఘనంగా ప్రారంభమైన మహా శివ రాత్రి వేడుకలు

### కిటకిటలాడుతున్న కంకటావ శివాలయం

మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 15:
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని గూడూరు మండలంలోని కంకటావ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖల తో పాటు పలు శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి వి.జయశ్రీ మరియు దేవస్థాన చైర్మన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేకువ జాము నుంచే పలు ప్రాంతాల నుండి కంకటావ శివాలయం భక్తులతో కిటకిటలాడుతుంది.తెల్లవారిజామున నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆ మహా శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.



# రాష్ట్రంలోని ప్రధానాలయాలను టెంపుల్ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం : ప్రత్తిపాటి

**-కూటమి పాలనలో భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణ.**

**-కోటప్పకొండ త్రికోటేశ్వరునిపై భక్తులకు అచంచలమైన నమ్మకం.. విశ్వాసం.-రాష్ట్ర బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది.**

**-మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనా దృక్పథంతో, భవిష్యత్ లో ఉద్యోగాల వెల్లువ.**

**-ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం..ఆలోచనలే రాష్ట్రానికి గొప్ప ఆర్ధిక వనరులు.-కోటప్పకొండ త్రికోటేశ్వరుని సకుటుంబంగా దర్శించుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**-చిలకలూరిపేట పట్టణం మొదలు కొండ దిగువ వరకు పలుచోట్ల అన్నదాన శిబిరాలు ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నవితరణ చేసిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :
చిలకలూరిపేట : కోటప్పకొండ త్రికోటేశ్వరుని భక్తులకు అచంచలమైన నమ్మకం, విశ్వాసం ఉన్నాయని, ఆ క్రమంలోనే లక్షలాది భక్తులు మహా శివరాత్రి నాడు స్వామి వారి దర్శనానికి విచ్చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ ఒకే సర్క్యూట్ పరిధిలోకి తెచ్చి, టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. ప్రియతమ నాయకుడి లక్ష్యం తప్పకుండా నెరవేరుతుందని, దాంతో పర్యాటకుల ఆకర్షణలో రాష్ట్రం.. దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి సతీమణి వెంకట కుమారి గారితో కలిసి వెళ్లిన ప్రత్తిపాటికి.. ఆలయ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. కోటయ్యస్వామి దర్శనానంతరం అర్చకులు ప్రత్తిపాటికి వేదాశ్వీరచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. స్వామి దర్శనానంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణ**

కూటమిప్రభుత్వంలో సర్వమత సమానత్వం ఉప్పొంగుతోందని, అన్ని మతాల ప్రజలు సంతోషంగా తమ ఆచారవ్యవహారాలు, పండుగలు జరుపుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఎక్కడా కూడా భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. కోటప్పకొండకు వచ్చే మార్గంలో శివరాత్రి సందర్భంగా పలుచోట్ల ఇతర మతాల వారు కూడా అన్నదాన శిబిరాలు, మజ్జిగ..మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది భక్తుల ఆకలిదప్పులు తీరుస్తున్నారని, ఇది నిజంగా ఎంతో గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శైవక్షేత్రాలన్నీ శోభాయమానంగా కోట్లమంది భక్తుల కేరింతలు, ఉత్సాహంతో కళకళలాడుతున్నాయన్నారు.

**5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్**

కూటమి ప్రభుత్వం ప్రకటించిన 2026-27 బడ్జెట్ రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు తప్పక నెరవేర్చేలా ఉందని, అన్నివర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమప్రాధాన్యం కల్పించారని ప్రత్తిపాటి తెలియచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమంతో పాటు.. రైతులు, యువత, మహిళల ఆశల సాకారానికి బడ్జెట్ తప్పకుండా దోహదపడుతుందన్నారు. అమరావతి, పోలవరం సంపూర్తితో పాటు.. ఎన్నికల మేనిఫెస్టో అమలుకు బడ్జెట్ ఉపకరిస్తుందని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. 15 ఏళ్ల పాటు కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే పేదరికం లేని సమాజం.. ప్రజలు కలలు గంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ తప్పకుండా సాకారమవుతుందన్నారు.

**మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనా దృక్పథంతో యువతకోసం ఉద్యోగాలే ఎదురుచూస్తాయి**

విద్య, ఐటీ శాఖల మంత్రి, యువనేత లోకేశ్ వినూత్న ఆలోచనా దృక్పథంతో విద్యారంగలో విప్లవాత్మక సంస్కరణలు ప్రారంభించారన్నారు. వాటి ఫలితంగా భవిష్యత్ లో యువతకోసం ఉద్యోగాలు వెల్లువలా వస్తాయని, నేటి విద్యార్థులు..రేపటి యువకులుగా మారే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురుచూసే పరిస్థితులు వస్తాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో మంత్రి లోకేశ్ పాదరసంలా స్పందిస్తూ... వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, దానివల్లే రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో జాతీయస్థాయిలోనే అగ్రస్థానంలో నిలుస్తోందన్నారు.

**పలు చోట్ల అన్నదాన శిబిరాలు, విద్యుత్ ప్రభలు ప్రారంభించిన ప్రత్తిపాటి**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కోటప్పకొండకు భక్తులను తరలించేందుకు ఏర్పాటు చేసిన 150 ప్రత్యేక బస్సులను పట్టణంలోని అడ్డరోడ్డు వద్ద ప్రత్తిపాటి ఉదయం ప్రారంభించారు. అనంతరం పట్టణంతో పాటు.. కోటప్పకొండ వెళ్లే మార్గంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాల్ని ఆయన ప్రారంభించి, స్వయంగా భక్తులకు అన్నవితరణ చేశారు. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు కోటప్పకొండ వెళ్ళే దారిలో శివుడి విగ్రహాన్ని



ప్రతిష్ఠ చేసిన అనంతరం కాకతీయ సేవా సంఘం, శాలివాహన సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, పాడురంగరావు మిత్ర మండలి, మల్లెల రాజేష్ నాయుడు ఫౌండేషన్, తేలప్రోలు రామ్మూర్తి ఆధ్వర్యంలో, కాపు సంఘం, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ, రాజా రమేష్ ఆధ్వర్యంలో, అచ్చుకోల విజయ భాస్కర్ మిత్ర మండలి, రాధ రంగ మిత్ర మండలి, కరణం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, శివ వెల్డింగ్ వర్క్, పురుషోత్తమపట్నం నందు 30వ వార్డు నాయకులు మొహిద్దిన్ ఆధ్వర్యంలో, పురుషోత్తమపట్నం వాసుదేవ్ ఆధ్వర్యంలో, పోతవరం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో, కోటప్పకొండ లో కాకతీయ కమ్మ సత్రం, జి.డి.సి.సి. బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. కోటప్పకొండలో బాలాజీ అగ్రికల్చర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాల్ ప్రారంభం చేశారు.



# వాలీబాల్ లీగ్ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు ప్రథమ స్థానం



భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి, 15: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు నిర్వహిస్తున్న పులికొండ రాధాకృష్ణ గుప్తా,కొసన సుబ్బారావు(ఎన్ డి ఎస్)మెమోరియల్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన వాలీబాల్ లీగ్ పోటీలు ఆదివారం సాయంత్రానికి ముగిశాయి. పోటీలలో 8 టీములకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిందని ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ మరియు సెక్రటరీ లు కరీంశెట్టి సుబ్బారావు,వంగర శేషగిరిరావు లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ కొసన సుబ్బారావు కుమారులు ప్రధమ బహుమతి కింద అందించిన రూ 25 వేలను ప్రథమ స్థానం సాధించిన కృష్ణాజిల్లా జట్టుకు అందించా మన్నారు.రెండవ బహుమతిగా కరీం శెట్టి వెంకటేశ్వరరావు.. వెంకాయమ్మ కుమారులు రూ 20,000 లు స్పాన్సర్ చేయగా రెండవ బహుమతి సాధించిన బాపట్ల జిల్లా జట్టుకు అందించామన్నారు. విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు స్పాన్సర్ చేసిన రూ 15000 ల ను మూడవ బహుమతి సాధించిన ప్రకాశం జిల్లా జట్టుకు అందించతం జరిగిందన్నారు. ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పడమట బాబు స్పాన్సర్ చేసిన రూ 10 వేల ను నాలుగవ బహుమతి సాధించిన ఎన్టీఆర్ జిల్లా జట్టుకు అందించారని వారు తెలిపారు.విశ్రాంత ఉపాధ్యాయులు దాది సుబ్బారావు స్పాన్సర్ చేసిన రూ 5 వేల ను ఐదవ బహుమతి సాధించిన గుంటూరు జిల్లా జట్టుకు అందించామని వారు పేర్కొన్నారు.క్రీడా ప్రతిభ కనపరిచిన నలుగురికి నగదు బహుమతులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. బహుమతులు స్పాన్సర్ చేసిన వారితో పాటు పులికొండ మల్లికార్జునరావు, బట్టు నాంచారయ్య(చారి) అల్లాబక్షు,కోసనా రఘు,ఎంపీ వెంకటరావు తదితరులు వారి సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా,కె రెడ్డయ్య,గార్యాల వెంకటేశ్వరరావు,గల్లా వెంకట శివ నాగేశ్వరరావు,చేబ్రోలు శ్రీనివాసరావు, అనూల్ హక్ పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు వారి సేవలను అందించారు.



## హనుమాన్ మందిరంలో శివరాత్రి జాగరణ కీర్తనలు

(పెన్ పవర్) పిబ్రవరి 15: , జహీరాబాద్, ఫిబ్రవరి 15)

మహాశివరాత్రి జాగరణ సందర్భంగా స్థానిక స్వర్ణకారుల మార్కెట్ లోని హనుమాన్ మందిరంలో ఆదివారం రాత్రంతా ఏకాదశి భజన మండలి ఆధ్వర్యంలో జాగరణ కీర్తనలు జరిగాయి. భక్తులు పాడిన కీర్తనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. శ్రీ గణేష్ కీర్తనలతో ప్రారంభమైన శివస్తోత్రాలు, శ్రీ రాముడు, గోవిందుడి కీర్తనలతో మందిరం అసాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమం లో రాంరతన్ సార్డా, పవన్ జాజు, లక్ష్మి వెంకటేష్ జాదవ్, దేవాన్ష్ సార్డా, అనీల్ సార్డా, భరత్ ఓజా, సూదాం వెంకట్, రాదేశ్యామ్ జాజు, ఎన్నం రఘు, ఓంప్రకాష్ పల్లోడ్, ఓంప్రకాష్, బత్తుల స్వప్నిల్, శ్రీశాంత్, శ్రీధర్, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక డెర్మటాలజీ & కాస్మెటిక్ సెంటర్‌ను ప్రారంబించిన...ఎమ్మెల్యే నసీర్ మంత్రి. పెమ్మసాని..

పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 15,

గుంటూరులో హైదరాబాద్, చెన్నై వంటి మెట్రో నగరాల్లో ఉండే స్థాయి అడ్వాన్స్‌డ్ డెర్మటాలజీ & కాస్మెటిక్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయం.

ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసిన డాక్టర్ మన్నె సింధుర , డాక్టర్ ఉప్పుటూరి అంజిత్ కి మా అభినందనలు.

ఈరోజుల్లో ప్రజల్లో అవగాహన పెరిగి, క్వాలిటీ ఆఫ్ లైఫ్‌కు ప్రాధాన్యం పెరిగిందని, అందుకే ఆధునిక డెర్మటాలజీ, కాస్మెటిక్ సేవల అవసరం కూడా పెరుగుతోందని పేర్కొన్నారు.

హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, అబ్నార్మల్ హెయిర్ గ్రోత్ చికిత్సలు, విటిలిగో సర్జరీలు, సన్ ఎక్స్‌పోజర్ వల్ల వచ్చే స్పాట్స్ వంటి సమస్యలకు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరం.

ఇలాంటి సేవలు వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఉంటాయి. గుంటూరులో ఈ స్థాయి సదుపాయాలు రావడం ప్రాంత ప్రజలకు మంచి అవకాశం.

గుంటూరులో ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు పెరగడం నగర అభివృద్ధికి దోహదం చేస్తుంది.

హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో సరైన సీపీఆర్ విధానం ప్రాణాలను కాపాడుతుంది. దాన్ని ఆటోమేటెడ్ చేయడం ఎంతో ఉపయోగకరమైన టెక్నాలజీ.

ప్రపంచవ్యాప్తంగా చాలా కొద్ది సంస్థలు మాత్రమే ఈ రంగంలో పనిచేస్తున్నాయి. ఈ స్టార్టప్ విజయవంతం కావాలి.గుంటూరులో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు, స్టార్టప్‌లు పెరగడం ప్రాంత యువతకు కొత్త అవకాశాలను తీసుకురానున్నాయి.

ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ , డిప్యూటీ మేయర్ షేక్ సజీల , కార్పొరేటర్ వేములపల్లి రాంప్రసాద్ ( బుజ్జి) తదితరులు పాల్గొన్నారు...



# కైలాసగిరి శివాలయంలో హరినామ సంకీర్తన



(పెన్ పవర్) పిబ్రవరి 15: జహీరాబాద్, ఫిబ్రవరి 15:)

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కైలాసగిరి శివాలయంలో జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం హరినామ సంకీర్తన అట్టహాసంగా జరిగింది. కైలాసగిరి శివాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వీరేశం ఆహ్వానం మేరకు హరేకృష్ణ మూమెంట్ బృందం రసరమ్య కీర్తనలు ఆలపించి ఆలయానికి వచ్చిన భక్తులను మంత్ర ముగ్దలను చేసింది. బృందం కీర్తనలకు భక్తులు నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. ఈ సందర్భంగా భక్తులను రంజింపజేసిన హరేకృష్ణ బృందానికిఅల్లాడి వీరేశం కృతజ్ఞతలు తెలిపారు

# రామతీర్థానికి పోటెత్తిన భక్తజనం

(పెన్ పవర్) పిబ్రవరి 15: – నెల్లిమర్ల :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం రామతీర్థానికి భక్తజనం ఆదివారం పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు ముందుగా రామస్వామిని దర్శించుకుని అనంతరం క్షేత్ర పాలకులు ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్నారు. అలాగే రామతీర్థం నీలాచలం కొండపై కొలువుదీరిన కోదండరాముడ్ని కూడా భక్తులు దర్శించుకున్నారు.16వ శతాబ్ధంలో అప్పటి విజయనగరం మహారాజు సీతారామచంద్ర గజపతిరాజు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ ఏకశిలతో ఏర్పడిన పెద్ద బోడికొండ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ కొండపై శ్రీ కోదండ రాముడి ఆలయం ఉంటుంది. ఇక్కడే సీతారాములు నడయాడిన ఆనవాళ్లు ఉన్నాయంటారు స్థానికులు. ప్రతి శివరాత్రి రోజున ఇక్కడ మూడు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిస్సా నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే, వైష్ణవ కేత్రం అయిన రామతీర్థంలో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

రామతీర్థం ఆలయ నిర్మాణం జరిగిన కాలంలో విజయనగరం సంస్థానం వారు పూసపాటిరేగ వద్ద గల కుమిలి ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన చేసేవారు. అక్కడ నుంచి ప్రతి శివరాత్రి రోజున అప్పటి సంస్థాన మహారాజుల కుటుంబం రామతీర్థానికి వచ్చి శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేవారు. సంస్థాన రాజ కుటుంబంతో పాటు ఆ ప్రాంతంలో అధికంగా ఉండే తీర ప్రాంత మత్స్యకారులు కూడా వారి వెంట వచ్చి శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. ఇక అప్పటి నుంచి కూడా సాధారణ భక్తులతో పాటు ప్రతి శివరాత్రి రోజున పూసపాటిరేగ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ప్రతి శివరాత్రికి మేళతాళాలతో రామతీర్థం చేరుకుంటారు. అక్కడ శ్రీ రామస్వామివారిని దర్శించుకొని, అలాగే, ప్రక్కనే ఉన్న క్షేత్రపాలకుడైన శ్రీ ఉమా సదా శివస్వామిని దర్శించుకుంటారు. ఆ తర్వాత ఆ రాత్రంతా శ్రీరామస్వామి, శివ నామస్మరణ చేస్తూ రాత్రంతా జాగారం చేస్తారు. మరుసటి రోజు వేకువజామునే రామతీర్థం స్వామివారి కోనేటిలో శుద్ధ స్నానమాచరించి, శివకేశవలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. దర్శినకోసం దీర్ఘ క్యూలైన్లు కనిపించాయి. దేవస్థానం అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, ప్రసాదాల పంపిణీ తో పాటు, 186 మందితో భోగాపురం సిఐ జి రామకృష్ణ, ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కల్యాణ మండపం గ్రౌండ్ లో భక్తులకు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి అందించారు. విజయనగరం, శ్రీకాకుళం బస్ డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు నడిపారు. కోనేరులో స్నానం ఆచరించే భక్తులకు ప్రమాదం జరగకుండా గజఈతగాలను ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆలయ ప్రాంగణంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసింది. మూడు రోజులు పాటు నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాలకు 5 లక్షలు మంది వస్తారని దేవాదాయ శాఖ అంచనా దీంతోపాటు మహిళలకు శ్రీ శక్తి ఫ్రీ బస్సు ఇవ్వడం వలన ఎక్కువ మంది మహిళలు పాల్గొనడం విశేషం దీనికి అనుగుణంగా అధికారులు ముందస్తుగా ఏర్పాటు చేశారు

02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# శివరాత్రి వేళ శివాలయాల్లో భక్తి జన సంద్రం - కాగిత దంపతులు

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 15: కృత్తివెన్ను మండలం వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు వారి సతీమణి కాగిత శిరీష.. కృత్తివెన్ను గ్రామం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మహాశివరాత్రి అన్న సమారాధన ట్రస్టు వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా పూజా కార్యక్రమంలో సతీసమేతంగా శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. కలిదిండిలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సమేత పాతాళ భోగేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు వారి సతీమణి కాగిత శిరీష..ఆలయం నందు ఏర్పాటుచేసిన పలు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ స్పీకర్ ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణ రాజు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మహా కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.







# శివనామస్మరణతో మారుమోగిన కేతకి

ఝరాసంగం ఫిబ్రవరి 15 (పెన్ పవర్)
పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజా నరసింహ అన్నారు.మహాశివరాత్రి పురస్కరించుకొని ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాతర మహోత్సవం వేదపండితులచే అంగరంగ వైభవంగా జరిగింది. కేతకి మొత్తం శివనామస్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ ఆలయ ఈ ఓ శివరుద్రప్ప ఆయా గ్రామాల నాయకులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

(పెన్ పవర్ ఝరాసంగం)
ఝరాసంగం మండలం లో సోమవారం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ జయంతి వరకు ఆయన విగ్రహాన్ని ఝరాసంగం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఎస్టి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాత అయ్యవారిపేట శివాలయంలో ప్రత్యేక పూజలు



(పెన్ పవర్) వాజేడు)
వాజేడు మండలం ధర్మవరం పాత అయ్యవారిపేట గ్రామంలో గోదావరి ఒడ్డున శివాలయంలో గ్రామ పురోహితులు రంగు రవీంద్రచారి ఆదివారం మహాశివరాత్రి రోజున శివాలయంకు వచ్చే భక్తులకు పూజలు చేశారు ఈ పూజ లో పానెం సురేష్ దంపతులు పైపూరి నాగేశ్వరావు ఫ్యామిలీ పాల్గొన్నారు

## పాత అయ్యవారిపే శివాలయంలో పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలు



(పెన్ పవర్) న్యూస్
వాజేడు మండలం ధర్మవరం పాత అయ్యవారిపేట గ్రామంలో గోదావరి ఒడ్డున శివాలయంలో గ్రామ పురోహితులు రంగు రవీంద్ర చారి ఆదివారం మహాశివరాత్రి రోజున శివాలయం కు వచ్చే భక్తులకు పూజలు చేశారు మరియు పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ సార్ ప్రత్యేక పూజలు చేయించుకున్నారు ఈ పూజ కార్యక్రమంలో
అల్లి సూరిబాబు బచ్చు సత్యనారాయణ కాలేశ్వరం సర్వేశ్వరరావు పానేం సురేష్ తోనూరు రఘుబాబు పలిశెట్టి శ్రీను తాడూరి సంపత్ బొల్లె నాగేంద్రబాబు పేరూరు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

## 2 వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన జి.సురేఖ

### నా పై నమ్మకం ఉంచి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు



(పెన్ పవర్) నారాయణఖేడ్ న్యూస్ )
నారాయణఖేడ్ మునిసిపల్ ఎలక్షన్ రెండో వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ గా గులాంగారి సురేఖ 248 ఓట్లు భారీ మెజారిటీతో ప్రత్యర్థులపై ఘన విజయం సాధించారు. విజయానికి సహకరించిన సహకారులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రచారకర్తలకు ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ గులాంగారి సురేఖ.అవినీతికి, అక్రమాలకు, అడ్డుకట్ట వేసి ధర్మము, న్యాయము కోసం రెండో వార్డు ప్రముఖ ముఖ్యా నాయకులు మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, న్యాయవాది నాథన్ డ్యాని, జీవన శ్రీకాంత్, రమేష్ పాతంగి, కూచుని ప్రకాష్, కూచుని నారాయణ, శంకర్ షట్కర్, లక్మణ్ సౌకారి, గొల్ల విఠల్, ఎక్నాథ్, రాఘవేంద్ర దేష్పాండే, లక్మణ్ సెట్, సాయి సెట్, అమృత్ మంగళపేట్ , ప్రజ్వేల్ , గడ్డం చిరంజీవి, అమృత్ డానీ మరియు తదితురులు వారి వంతు బాధ్యతను స్వీకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గులాంగారి సురేఖ గెలుపు కోసం ఒక అడుగు ముందుక వేసి తొలి అడుగులోనే తమ సత్తా చాటారు, ఇచ్చిన మాట నిలుపుకున్నారని గద్గద స్వరముతో కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి నగర్ తండాలో 10 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం చేసిన సర్పంచ్ సూవాలిబాయి



(పెన్ పవర్) నాగల్ గిద్ద న్యూస్
నాగల్ గిద్ద మండల పరిధిలోని శాంతి నగర్ తండా పంచాయతీలోనీ కిషన్ నాయక్ తండాలో పది లక్షల సిసి రోడ్డు పనులను సర్పంచ్ సూవాలిబాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా గ్రామపంచాయతీలు అయిన కూడా రోడ్డు సౌకర్యాలు లేక ఇన్ని రోజులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇప్పుడు కొత్తగా సర్పంచులు ఎన్నికైనప్పటినుండి ప్రతి తండాలో రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేసుకుంటున్నామని ఆనంధం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దొండిభ, ప్రేమ్ సింగ్ తదితర తండా పెద్దలు పాల్గొన్నారు

## వైభవంగా నగర సంకీర్తన

(పెన్ పవర్) జహీరాబాద్, ఫిబ్రవరి 15)
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 194 వ నగర సంకీర్తన వైభవంగా జరిగింది. పట్టణంలోని సాయిరాం కాలనీలోని పోచమ్మ ఆలయంలో భక్తులు ఉత్సాహభరితంగా కీర్తనలు చేశారు. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినానికి సంబంధించి శివరాధన చేస్తూ నృత్యాలు చేశారు. దీంతోపాటు వచ్చే హోలీ వేడుకలను సంకీర్తన బృందం ఘనంగా జరుపుకొంది. ఒకరినొకరు పుష్పాలను వెదజల్లుతూ హోలీ వేడుకలు జరిపారు.



## మహా శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు

(పెన్ పవర్) ఝరాసంగం
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ నియోజకవర్గం సామజిక నాయకులు కాంట్రాక్టర్ రాజు పటేల్ జహీరాబాద్ డివిజన్ పరిధిలోని పలు శివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులతో కలిసి శివనామ స్మరణలో పాల్గొన్నారు. శివాలయాల్లో భక్తుల సందడి మధ్య భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత మన సంస్కృతికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా శివరాత్రి వేడుకలు

### - మరకత లింగానికి లక్ష పుష్పార్చన





(పెన్ పవర్) ఝరాసంగం
మహాశివరాత్రి సందర్భంగా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఒకే ప్రాంగణంలో ప్రతిష్ఠించిన 12 జ్యోతిర్లింగాలను భక్తులు దర్శించి ప్రత్యేక అర్చనలు చేసి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వర స్వామి ఆధ్వర్యంలో రుద్రహోమం వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన పూర్ణాహుతి నిర్వహించి ఆశీర్వచనం అందించారు.తదుపరి మహిళలు, భక్తులు కలిసి మరకత లింగానికి లక్ష పుష్పార్చన చేశారు. మంత్రధ్వనులు, శివనామస్మరణలతో ఆశ్రమం భక్తిరసంతో నిండిపోయి భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ శ్రీ నందిని గిరి మాత, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## నూతన అంగులతో కొల్లూరు పాఠశాల మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం



(పెన్ పవర్) ఝరాసంగం
ప్రైవేట్ పాటశాలకు ధీటుగా కొల్లూరులో ప్రభుత్వ పాటశాలకు నూతన పెయింటింగ్ వేయించడం జరిగింది,ఎన్నో రోజులుగా పాటశాలకు పెయింటింగ్ లేక పాటశాలకు నూతన పాలకవర్గం పగ్గాలు చేపట్టినవేంటనే గ్రామ పంచాయతీ కార్యాలయానికి మరియు పాటశాలకు ప్రభుత్వా కార్యాలయాలకు నూతన వరువడి సృష్టించాలనే మంచి ఉద్ధ్యేశంతో పెయింటింగ్ వేయించడం జరిగింది.బడిని దేవాలయం గా బావించే మనము మన పిల్లలకు చక్కని వాతవరణంలో విద్యను అందజేయాలనే మంచి సంకల్పంతో పాటశాలకు పెయింటింగ్ వేసి ప్రైవేట్ పాటశాలకు ధీటుగా ప్రభుత్వా పాతశాలను రూపుదిద్దడం జరిగింధని నూతన పాలకవర్గం అభిప్రాయపడింది,అలాగే గ్రామంలో గల విద్యార్థుల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేసారు...ఈ కార్యక్రమము గ్రామ పెద్దలు మరియు గ్రామ నూతన పాలకవర్గం అధ్వర్యంలో నిర్వహించారు.

# పాకిస్థాన్‌ను మట్టికరిపించిన భారత్... వరల్డ్ కప్ సూపర్-8లోకి గ్రాండ్ ఎంట్రీ

**టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం**

**61 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించిన టీమిండియా**

**భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఇషాన్ కిషన్ (77)**

**వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్.. సూపర్-8లోకి ప్రవేశం**

**భారత బౌలర్ల ధాటికి 114 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 61 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈరోజు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఈ విజయంతో గ్రూప్-ఏలో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. తద్వారా టోర్నమెంట్‌లో సూపర్-8 దశకు అధికారికంగా అర్హత సాధించింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆది నుంచే తడబడింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు పాక్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా ఆరంభంలోనే వికెట్లు తీసి పాక్‌ను కోలుకోలేని దెబ్బతీశారు. ఒక దశలో 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఉస్మాన్ ఖాన్ (44) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. అయితే, అతడు ఔటైన తర్వాత పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయింది. భారత బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. హార్దిక్, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో భారత్ గ్రూప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. అభిషేక్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి తిలక్ వర్మ (25), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) నుంచి మంచి సహకారం లభించింది. అయితే, మిడిల్ ఓవర్లలో హార్దిక్ పాండ్య (0) విఫలమవడంతో స్కోరు వేగం తగ్గింది. చివర్లో శివమ్ దూబే (17 బంతుల్లో 27), రింకు సింగ్ (4 బంతుల్లో 11) వేగంగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది. పాక్ బౌలర్లలో సైమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు.

ఇక, భారత్ గ్రూప్-ఏలో తన చివరి లీగ్ మ్యాచ్‌ను నెదర్లాండ్స్ తో ఈ నెల 18న అహ్మదాబాద్‌లో ఆడనుంది.

# నేపాల్‌పై గెలిచి... దర్జాగా సూపర్-8 లోకి ప్రవేశించిన వెస్టిండీస్

- టీ20 ప్రపంచకప్‌లో నేపాల్‌పై వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో భారీ విజయం
- ఈ విజయంతో గ్రూప్-సి నుంచి సూపర్ 8 దశకు అర్హత సాధించిన విండీస్
- అజేయ హాఫ్ సెంచరీతో రాణించిన షాయ్ హోప్, హెట్‌మెయర్ మెరుపు ఇన్నింగ్స్
- బౌలింగ్‌లో 4 వికెట్లతో నేపాల్‌ను దెబ్బతీసిన జాసన్ హోల్డర్
- ఈ ఓటమితో టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించిన నేపాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుత ప్రదర్శనతో సూపర్ 8 దశకు అర్హత సాధించింది. ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నేపాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కరీబియన్ జట్టు, ఈ టోర్నీలో నేపాల్ ప్రస్థానానికి ముగింపు పలికింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌కు కెప్టెన్ నిర్ణయం సరైనదని బౌలర్లు నిరూపించారు. జాసన్ హోల్డర్ (4/27) అద్భుత బౌలింగ్‌తో నేపాల్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, దీపేంద్ర సింగ్ ఐరీ (47 బంతుల్లో 58) ఒంటరి పోరాటం చేసి హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో సోంపాల్ కమీ (15 బంతుల్లో 26) వేగంగా ఆడటంతో నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేయగలిగింది. అనంతరం 134 పరుగుల సులభ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్ బ్రాండన్ కింగ్ (22) మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. అతను ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన షిమ్రాన్ హెట్‌మెయర్ (32 బంతుల్లో 46 నాటౌట్), మరో ఓపెనర్, కెప్టెన్ షాయ్ హోప్ (44 బంతుల్లో 61 నాటౌట్)తో కలిసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించడంతో విండీస్ కేవలం 15.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ కు ఇది వరుసగా మూడో విజయం కాగా, ఈ గెలుపుతో సూపర్ 8లో అడుగుపెట్టింది. మరోవైపు, ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఓటములతో నేపాల్ టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించింది.

# టీ20 వరల్డ్ కప్: నమీబియాపై విజయంతో లీగ్ దశ ముగించిన అమెరికా



- టీ20 ప్రపంచకప్‌లో నమీబియాపై 31 పరుగులతో అమెరికా విజయం
- తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 20 ఓవర్లలో 199 పరుగులు
- అర్ధ శతకాలతో రాణించిన సంజయ్ కృష్ణమూర్తి (68లి), మోనాంక్ పటేల్ (52)
- ఛేదనలో 168 పరుగులకే పరిమితమైన నమీబియా
- నమీబియా తరపున లౌరెన్ స్టీన్‌క్యాంప్ (58) పోరాటం విఫలం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో అమెరికా 31 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అమెరికా బ్యాటర్లు సంజయ్ కృష్ణమూర్తి, కెప్టెన్ మోనాంక్ పటేల్ అర్ధ శతకాలతో చెలరేగడంతో తొలుత భారీ స్కోరు నమోదైంది. అనంతరం లక్ష్య ఛేదనలో నమీబియా తడబడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అమెరికా, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ మోనాంక్ పటేల్ (30 బంతుల్లో 52) మెరుపు ఆరంభాన్ని అందించగా, చివర్లో సంజయ్ కృష్ణమూర్తి (33 బంతుల్లో 68 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. వీరిద్దరి ధాటికి అమెరికా సునాయాసంగా భారీ స్కోరు చేయగలిగింది. నమీబియా బౌలర్లలో విల్లెమ్ మైబర్గ్, గెరార్డ్ ఎరాస్మస్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా, 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 168 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ లౌరెన్ స్టీన్‌క్యాంప్ (39 బంతుల్లో 58) ఒక్కడే అర్ధ శతకంతో పోరాడాడు. మిగతా బ్యాటర్ల నుంచి ఆశించిన సహకారం లభించలేదు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ రెండు వికెట్లతో రాణించగా, సౌరభ్ నేత్రావల్కర్, అలీ ఖాన్, శుభమ్ రంజానె తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కాగా, లీగ్ దశను అమెరికా విజయంతో ముగించింది. గ్రూప్-ఏలో ఉన్న అమెరికా మొత్తం 4 మ్యాచ్ లు ఆడి 2 విజయాలతో భారత్, పాక్ తర్వాత మూడో స్థానంలో ఉంది.

# సూపర్ స్టార్‌ని వెనక్కి నెట్టిన ఐకాన్ స్టార్!







జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన -బాహుబలి- సిరీస్ తరువాత స్టార్స్ చేసే ప్రతి సినిమా లార్జెన్ దెన్ లైఫ్ మూవీగానే చేయాలని చూస్తున్నారు. అలాంటి కథలనే ఎంచుకుంటున్నారు. బడ్జెట్ విషయంలోనూ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రతీదీ భారీ స్థాయిలోనే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో సినిమా బడ్జెట్‌లు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. బడ్జెట్‌ని బట్టి స్టార్ల పారితోషికాలు కూడా చుక్కలని తాకుతుండటం తెలిసిందే. ఒకప్పుడు భారీ స్థాయిలో రికార్డు స్థాయి పారితోషికాలు అనేవి బాలీవుడ్ వరకే పరిమితంగా ఉండేవి. కానీ దక్షిణాదిలో పాన్ ఇండియా సినిమాల ట్రెండ్ మొదలయ్యాక అది దక్షిణాదికి కూడా పాకింది. ప్రపంచ సినిమాతో పోలిస్తే ఇండియాలోనే సినిమాల నిర్మాణం ఎక్కువ. సినిమాల హడావిడీ కూడా ఎక్కువే. బాలీవుడ్ టు టాలీవుడ్ వరకు స్టార్స్ కూడా ఎక్కువే. అయితే పాన్ ఇండియా సినిమాల ప్రవాహం పెరిగిన స్టార్స్ భారీ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఇండియాలో అత్యధికపారితోషికాన్ని అందుకుంటున్న టాప్ 3 స్టార్స్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ జాబితాలో ఇండియా వైడ్‌గా నిలిచింది ముగ్గురు స్టార్స్. బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్. అత్యధిక పారితోషికాన్ని తీసుకుంటూ షారుక్ ఖాన్ మొదటి స్థానంలో నిలిచాడు. రెండవ స్థానంలో రజనీకాంత్‌ని వెనక్కి నెట్టి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నిలవడం గమనార్హం. మూడవ స్థానంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నిలిచారు. పారితోషికం విషయంలో ఫార్మాట్‌ని మార్చిన ఈ స్టార్స్ ఇప్పుడు సినిమా లాభాల్లో వాటాలని పారితోషికాలుగా డిమాండ్ చేస్తుండటం తెలిసిందే. బాలీవుడ్ బాక్సాఫీస్ బాద్‌షాగా పేరు తెచ్చుకున్న షారుక్ ఖాన్ వరుస ఫ్లాపుల తరువాత -పఠాన్-తో మళ్లీ ట్రాక్‌లోకి రావడం తెలిసిందే. ఈ సినిమా లాభాల్లో తన వాటా కింద షారుక్ రూ.350 కోట్లు తీసుకున్నాడు. ఇండియన్ సినిమాల్లో ఓ మీరో ఇంత పెద్ద మొత్తంలో పారితోషికంగా తీసుకోవడం ఇదే ఫస్ట్ టైమ్. ఇంత మొత్తం దక్కించుకోవడంతో షారుక్ ఇండియన్ హీరోల్లో అత్యధిక మొత్తం అందుకుంటున్న హీరోగా మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తరువాత స్థానంలో బన్నీ వచ్చి చేరాడు. పుష్ప, పుష్ప 2 సినిమాలతో బ్లాక్‌బస్టర్ హిట్‌లని సొంతం చేసుకున్న బన్నీ రూ.300 కోట్లు డిమాండ్ చేస్తున్నాడు. ఈ జాబితాలో సూపర్‌స్టార్ రజనీకాంత్ మూడవ స్థానంలో నిలుస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో రజనీ నటించిన మూవీ -జైలర్-. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుని రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ఈ సినిమా నుంచే రజనీ రూ.200 కోట్లకు మించి ఒక్కో సినిమాకు డిమాండ్‌చేస్తున్నారట. అయితే ప్రస్తుతం చేస్తున్న 174వ ప్రాజెక్ట్‌కు మాత్రం ఆ మొత్తాన్ని పెంచేశారని, రూ.225 కోట్లు ఈ ప్రాజెక్ట్‌కు తీసుకుంటున్నారని తెలిసింది. రానున్న రోజుల్లో ఈ జాబితాలోకి మహేష్ వచ్చి చేరతాడా?.. లేక ఎన్టీఆర్, రామ్ చరణ్‌లు చేరతారా అన్నది వేచి చూడాల్సిందే.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com